




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 278 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం శుక్రవారం 14 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 278 PAGES : 8 EDITOR : G A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM FRI 14 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## విజయవాడ-వారణాసి మధ్య నేరుగా విమాన సర్వీసులు..

## ప్రారంభించిన రామ్మోహన్

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ ప్రజలకు మరో కీలక విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చింది. విజయవాడ విమానాశ్రయం నుంచి వారణాసికి నేరుగా నూతన ఇండిగో సర్వీసులను పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కాశీ యాత్ర మరింత సులభం కానుంది. ఈ విమాన సర్వీసులు వారానికి మూడు రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. మంగళ, గురు, శనివారాలు ఈ నగరాల మధ్య విమానాలు

- మిగతా 2లో

# ఇది ఆరంభం మాత్రమే..

## గ్రాఫిక్స్ అన్నవాళ్ల కళ్లు తెరిపించేలా అమరావతి

- అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం
- హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని వెల్లడి
- రాజధాని నిర్మాణానికి ఐదు కీలక సూత్రాలను ప్రకటించిన ముఖ్యమంత్రి
- భూములిచ్చిన రైతుల త్యాగాన్ని కొనియాడిన చంద్రబాబు
- మూడు రాజధానుల విధానంతో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని విమర్శ
- 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపు





**పెన్ పవర్ డెస్క్:** మూడు రాజధానుల పేరుతో గత ప్రభు త్వం ఆడిన 'మూడు ముక్కల ఆట'తో అమరావతి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పూర్తిగా విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని పూసగుచ్చినట్టు వివరించారు.

**అసెంబ్లీలో ఒక మాట.. బయట మరో నాటకం**

గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు, రాజధానికి 30 వేల ఎకరాలు చాలదు, 40-50 వేల ఎకరాలు ఉండాలని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గొంతెత్తారు. తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని నాటకాలు ఆడారు. కానీ, ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. ఈ చర్య నన్ను తీవ్రంగా బాధించింది"

- మిగతా 2లో



## చంద్రబాబు రెడ్ బుక్ పాలనతో ప్రతిపక్షాన్ని అణిచివేస్తున్నారు

- జైలులో నన్ను కూడా అవమానించారు: జగన్
- కర్నూలు జైలులో ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్
- బాధితులే నిందితులుగా మారుతున్నారని, విరూపాక్షి ఘటనే ఉదాహరణ అన్న జగన్
- బీసీ, మైనారిటీ నేతలను లక్ష్యంగా చేసుకుని కేసులు పెడుతున్నారని విమర్శ
- తాను నాటిన తప్పుడు విత్తనాలే రేపు చంద్రబాబును చుట్టుకుంటాయని హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు ఘటనే నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ అన్నారు. కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం ఆయన ములాఖత్‌లో భాగంగా కలిశారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ..

- మిగతా 2లో



## 'పంచధారల' వారసత్వ సంపదకు ముప్పు..

## కేంద్రం జోక్యం చేసుకోవాలి

- రాజ్యసభలో పంచధారల మైనింగ్ అంశాన్ని లేవనెత్తిన వైవీ సుబ్బారెడ్డి
- వారసత్వ కట్టడాల పరిరక్షణకు మైనింగ్ తక్షణం ఆపాలని డిమాండ్
- కేంద్ర మంత్రులను కలిసి ఫిర్యాదు చేసిన వైసీపీ ఎంపీలు
- అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ పాత్రపై సీబీఐ విచారణకు అభ్యర్థన
- 10 రోజుల్లోగా కేంద్ర బృందం పరిశీలిస్తుందని కేంద్ర మంత్రుల హామీ

- మిగతా 2లో

## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు.. వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి

- ప్రపంచ ఏనుగుల దినోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్
- దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కి పెరిగిందన్న డిప్యూటీ సీఎం
- మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వన్యప్రాణుల సంరక్షణ, మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు

- మిగతా 2లో






## మా సార్ మాకే కావాలి..

### రోడ్డెక్కిన విద్యార్థులు, వెనక్కి తగ్గిన ఝార్ఖండ్ ప్రభుత్వం

- ఝార్ఖండ్‌లో హెడ్ మాస్టర్ బదిలీపై విద్యార్థుల ఆందోళన
- మూడు రోజులుగా ప్రధాన రహదారిని దిగ్బంధించిన విద్యార్థులు
- నచ్చజెప్పబోయిన అధికారిపై దాడి, పోలీస్ స్టేషన్‌పై రాళ్లదాడి
- దిగివచ్చిన అధికారులు, హెడ్ మాస్టర్ బదిలీ ఉత్తర్వులు రద్దు
- ఉపాధ్యాయుడితో ఫోన్‌లో మాట్లాడి ఆందోళన విరమించిన విద్యార్థులు

- మిగతా 2లో

## విదేశాంగ విధానమంటే ఆలింగనాలు కాదు

### మోదీపై రాహుల్ గాంధీ విమర్శలు



- ప్రధాని నరేంద్ర మోదీ తీరుపై రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు
- వేదికపైనే కాంగ్రెస్ నేతను కౌగిలించుకుని సెటైర్
- చైనా, ఇరాన్ విషయంలో భారత వైఖరిని తప్పుపట్టిన రాహుల్
- బీజేపీ, ఆరెస్సెస్‌ను జోకర్ల బృందంగా అభివర్ణన

- మిగతా 2లో

## ముందు భారత్‌కు తిరిగి రండి.. ఆ తర్వాతే పిటిషన్ విచారిస్తాం

### విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టు స్పష్టీకరణ

- విదేశాల్లో ఉంటూ క్రిమినల్ బాధ్యతల నుంచి తప్పించుకోలేరన్న బాంబే హైకోర్టు
- ఇండియాకు తిరిగొస్తే సమస్యకు పరిష్కారం చూపుతామని వెల్లడి
- ఎప్పుడు తిరిగొస్తారో పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశం

**పెన్ పవర్ డెస్క్:** పరారీలో ఉన్న ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా దాఖలు చేసిన పిటిషన్లపై బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తారో స్పష్టం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేస్తే తప్ప... 'పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల చట్టం' చట్టబద్ధతను సవాలు చేస్తూ ఆయన వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టబోమని ధర్మాసనం తెగేసి చెప్పింది.దేశం దాటి విదేశాల్లో

- మిగతా 2లో



## 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు.. ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు.

- మిగతా 2లో




# మీరు చేయకపోతే మేమే చేస్తాం

## ప్యాకేజ్డ్ ఫుడ్ అంశంలో కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం



- ప్యాకేజ్డ్ ఫుడ్‌పై హెచ్చరిక లేబుళ్లపై కేంద్రానికి సుప్రీంకోర్టు అల్టిమేటం
- కార్పొరేట్ సంస్థల ఒత్తిడికి తలొగ్గుతున్నారా అని కేంద్రాన్ని నిలదీత
- తుది నిర్ణయం చెప్పేందుకు ప్రభుత్వానికి రెండు వారాల గడువు

**పెన్ పవర్ డెస్క్:** అధిక మొత్తంలో ఉప్పు, చక్కెర, కొవ్వు ఉండే ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ప్యాకెట్లపై ముందు భాగంలో హెచ్చరిక లేబుళ్లను తప్పనిసరి చేయడంలో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "మీరు చేయలేకపోతే, మేమే అమలు చేసేలా చూస్తాం" అంటూ గట్టి హెచ్చరిక జారీ చేసింది.

- మిగతా 2లో

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## పూర్వ విద్యార్థి సేవాభావం.. పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ వితరణ




**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** పూర్వ విద్యార్థిగా చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిక్కవోలు శాఖ మేనేజర్ ఎన్. బాలరాజు పెదగార్లపాడు ఎంపీపీ ప్రాథమిక పాఠశాలకు రూ. 10 వేల విలువైన వాటర్ డిస్పెన్సర్‌ను వితరణగా అందించారు. వోల్టాస్ మినీ మ్యాజిక్ పర్ల్-ఆర్ 500 వాట్ వాటర్ డిస్పెన్సర్‌ను బాలరాజు తరఫున ఆయన స్నేహితులు, యూటీఎఫ్ పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ, గంగవరం మండల యూటీఎఫ్ అధ్యక్షుడు కె. బొజ్జిదొర గురువారం పాఠశాలకు అందజేశారు. పరికరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరావు దొర, సహోపాధ్యాయిని ఎన్. దుర్గాదేవి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కారం గుబ్బాలమ్మ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యనభ్యసించిన బాలరాజు విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ డిస్పెన్సర్ అందించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించవచ్చని తెలిపారు. పాఠశాల తరఫున ఎన్. బాలరాజుకు, ఆయన తరఫున పరికరాన్ని అందజేసిన కె. కృష్ణ, కె. బొజ్జిదొరలకు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయాలి







- రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్టోరల్ అధికారులతో సమీక్ష
- ఓటరు జాబితా పరిశీలకులు కె మాధవీలత

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పని చేసి నాణ్యమైన, విశ్వసనీయమైన తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని తూర్పు గోదావరి జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాధవీలత అన్నారు. తూర్పు గోదావరి జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు బజార్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. మాధవీలత మొదటి పర్యటన గురువారం జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, నియోజకవర్గాల ఎలక్టోరల్ నమోదు అధికారులు సూపర్వైజర్లు, బి ఎల్ ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. మాధవీ లత మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొన్ని నెలలుగా పారదర్శకంగా కొనసాగుతోందని, ప్రతి దశలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ స్థాయిలో బి ఎల్ ఓ,లు, ఏ ఈ ఆర్ ఓలు, , బి ఎల్ ఏ లు అందుబాటులో ఉంటె సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతాయన్నారు. స్థానికంగా పరిష్కారం కాని ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా నేరుగా తన దృష్టికి తీసుకురా వచ్చని సూచించారు. ఏ ఓటు కూడా పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మాధవీలత ఆదేశించారు. అందుబాటులో లేని , హాజరు కాలేని ఓటర్లను వీడియో కాల్ ద్వారా నిర్ధారించి, పూర్తి డాక్యుమెంటేషన్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి నోటీసు, క్లెయిమ్‌కు ప్రత్యేక ఫైల్ తప్పనిసరిగా నిర్వహించాలని, నోటీసు డెలివరీ, అంగీకార పత్రాలు, విచారణలో సమర్పించిన పత్రాలు, వర్చువల్ విచారణ స్క్రీన్‌షాట్‌ల ప్రింట్లు భద్రపరచాలని చెప్పారు. నోటీసులను వేగంగా పరిష్కరించడంతో పాటు క్లెయిమ్ వచ్చిన వెంటనే తదుపరి స్థాయికి అసైన్ చేయడం ద్వారా అవి ప్రాసెస్‌లోకి వస్తాయని వివరించారు. .జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఈ ఆర్ ఓ లు పరిష్కరిం చిన నోటీసులు, క్లెయిమ్‌లు క్వాలిటీ చెక్ కోసం కలెక్టరేట్ లో ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్‌లిస్ట్ పాటించకుండా విచారణ ముగించడం లేదా హియరింగ్‌ను తిరస్కరిం చడం జరగకుండా అధికా రులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ఏ ఎస్ డి ఓటరు జాబితాలను ప్రతి పోలింగ్ కేంద్రం, సంబంధిత తహసీల్దార్ కార్యాల యంలో అందుబాటులో ఉంచి ప్రజల అభ్యంతరాలు స్వీకరిస్తున్నామని, అదే జాబితాలను జిల్లా వెబ్‌సైట్, భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లలో కూడా అప్లోడ్ చేసినట్లు తెలిపారు. అభ్యంతరాల స్వీకరణకు ఆగస్టు 30, వరకు గడువు ఉండగా, నోటీసుల దశ క్లెయిమ్‌ల పరిష్కారం జూలై 31 నుంచి సెప్టెంబర్ 28, 2026 వరకు కొనసాగుతుందన్నారు. తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 3, 2026న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య హేతుబద్ధంగా ఉండాలని, నోటీసుల పంపిణీ పారదర్శకంగా జరగాలని, క్లెయిమ్‌లు అభ్యంతరాల పరిష్కారం వేగవంతంగా ఉండాలని కోరారు. బి ఎల్ ఓ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సమాచారం చేరేలా అవగాహన నిర్వహిం చాలని సూచించారు. ఈ సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ, బీజేపీ, సీపీఐ, కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ, బీఎస్పీ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎం.రాజా రమేష్ ప్రేమ్‌కుమార్, పీఐపీ టి.రాజేశ్వరరావు, ఆర్.శివరాముడు, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్.భాస్కర్ రెడ్డి, రెవిన్యూ అధికారి కె.ఆనందరావు, డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎంసీ కనకరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ), ఓఎన్‌జీసీ, శ్రీమతి పి.భాగ్యవతి లు సమావేశం లో పాల్గొన్నారు .

## చెరువు ఆక్రమణ పై చర్యలు ఉన్నట్టా లేనట్టా..?






**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు: 13:** రెండు మండలాలు అయినా సీతానగరం మండలం పరిధిలోనినాగంపల్లి కోరుకొండ బొల్లెద్దుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న బొల్లెద్దుపాలెం చెరువు సుమారు 75 ఎకరాల చెరువు చెరువు లో రోడ్డు నిర్మాణం , నిబంధనలకు విరుద్ధంగా చెరువు లో నిర్మించిన రోడ్డు పై మైనింగ్ వాహనాల రాకపోకలు చెరువు గట్టు కు సమీపంలో మైనింగ్ బ్లాస్టింగ్ కార్యక్రమాలు.. చెరువు ఆక్రమణ పై చిన కోండేపూడి గ్రామానికి చెందిన చిడిపి నకుల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు తో నాలుగు శాఖలు అయినా మైనింగ్, రెవెన్యూ, పొల్యూషన్, ఇరిగేషన్ శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేశారు. అధికారులు 13వ తేదిన విచారణ చేపట్టారు. సరిహద్దులో ఉన్న చెరువు ఒక పక్క పాయింట్లను అధికారులు గుర్తించి సర్వే చేశారు. పిటిషనర్ నకుల సురేష్ వాదన 110 సర్వే నంబర్ బిల్లెదుపాలెం గ్రామ రెవెన్యూచెరువును ఆక్రమించి రోడ్డు నిర్మాణం చేశారు అని అలాగే నాగశీపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో 240 సర్వే నంబర్ లో ఉన్న క్వారీ చెరువుకు ఎంత దూరంలో ఉందని పిటిషన్ లో అడగడం జరిగింది. దీనిపై అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులు చెరువు ఆక్రమణకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు కనిపిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం వాటిని పట్టించుకోలేదు. అధికారులు కళ్లు ముందే మైనింగ్ వాహనాలు చెరువు గట్టు పై స్వేచ్ఛగా తిరుగుతున్న వారిపై చర్యలు తీసుకోలేదు దీనిని బట్టి చూస్తుంటే అధికారుల కుమ్మక్కై సర్వే నిర్వహించి సర్వే రిపోర్ట్ వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని చేతులు దులుపుకున్నారు. ఈ ఇన్స్పెక్షన్ఏ జి మైనస్ జి. వేగ్నేశ్వరుడు, సీతానగరం తహసిల్దార్ శ్రీనివాస్, కోరుకొండ డిప్యూటీ తహసిల్దార్ డి. సాయిరాం, మైన్స్ అర్ ఐ జ్యోతిర్మయి, సర్వేయర్ శ్రీనివాస్, పొల్యూషన్ ఏ ఈ ఈ గౌతమ్ రాజు, ఎమ్ ఎల్ ఎస్ ఓ ఈ అనితా, విఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూటమికి అంటకాగుతూనే వేరు “కుంపటి”....

### కూటమి నిర్ణయం లేదు కానీ సర్పంచ్ అభ్యర్థి పేరు ప్రకటన



**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 13:-** కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న వేళ జగ్గంపేట నియోజకవర్గంలో మాత్రం విభిన్న రాజకీయం నడుస్తోంది. జగ్గంపేట అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన బిజెపి సంపన్న నేతగా ఉన్న ఒక నాయకుడు కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉంటూనే కూటమి నుండి ఎలాంటి అధికారిక నిర్ణయం రాక ముందే స్థానిక సంస్థల ఎన్నికలకు తనకు నచ్చిన అభ్యర్థు లను సర్పంచ్ క్యాండెట్లుగా ప్రకటిస్తుండడం సొంత పార్టీలో కొందరికి తలనొప్పిగానే మారింది. ఇదే ఇప్పుడు కూటమిలో చర్చనీయాంశంగా మారింది.

**కూటమి నిర్ణయం లేకుండానే...**

జగ్గంపేట నియోజకవర్గం టీడీపీ తరపున సీనియర్ నేత ప్రస్తుత ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కూటమి ధర్మం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపికపై మూడు పార్టీల సమన్వయంతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

కానీ ఆ నాయకుడు మాత్రం కూటమి నుండి ఎలాంటి మార్గదర్శకాలు రాకుండానే తన సొంత లెక్కలతో సర్పంచ్ అభ్యర్థుల పేర్లను అనౌన్స్ చేస్తుండడం కూటమి స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని కూటమి శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

**“అంటకాగుతూనే కుంపటి” అంటున్న ఆరోపణలు**

కూటమిలో ఉన్నామని చెబుతూనే, కూటమి విధానాలను పక్కన పెట్టి వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవడం కూటమి ఐక్యతకు దెబ్బ అనే విమర్శలు వస్తున్నాయి. కూటమి నిర్ణయానికి కట్టుబడిన్నట్లు తంటికొండ గ్రామంలో స్థానిక శాసనసభ్యులు తో కలిసి ఇంటింటా టిడిపి కార్యక్రమాలు ఆ నాయకుడు ఇటీవల పాల్గొన్నట్లు సమాచారం దీనితో “పైకి కూటమి అంటారు, లోపల తమకు నచ్చినట్టు చేసుకుంటారు” అని స్థానిక నాయకులు గుసగుస లాడుకుంటున్నారు.

ఇప్పటికే ఒక గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గా ఆ నాయకుడు తరపున ఒక యువకుడును ప్రకటించడంతో ఆయా గ్రామాల్లో టీడీపీ, జనసేన శ్రేణుల్లో అయోమయం నెలకొంది. దీనితో ఆ గ్రామానికి చెందిన కూటమి నాయకులు గ్రామంలో బలమున్న బలమైన నియోజవర్గ స్థాయి నాయకులు కూడా ఇలాంటి వ్యక్తిని ఎక్కడ సర్పంచ్ గా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని వార్డు సభ్యుడుగా కూడా పనికిరాని వ్యక్తి సర్పంచ్ అంటూ చూద్దాం ఎలా జరుగుతుందో అంటూ శబదం చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. కానీ ఆ నాయకుడైతే ప్రకటించిన పేరు గ్రామంలో డిపాజిట్ కూడా వచ్చే ఆలోచన లేదని గ్రామానికి చెందిన సాధారణ వాటర్ కూడా చర్చించుకోవడం కోసమెరుపు.

**నాయకత్వం స్పందన కోసం ఎదురుచూపు**

కూటమి నాయకత్వం ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా అని అందరూ ఎదురుచూస్తున్నారు. కూటమి పటిష్టంగా ఉండాలంటే ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**గతంలోనూ మాట మార్చిన ఆ నాయకుడు**

గత సంవత్సరం క్రితం మండల ప్రధాన గ్రామమైన గోకవరానికి సర్పంచ్ క్యాండెట్ గా పలానా వ్యక్తి అని అనౌన్స్ చేసి సొంత నిర్ణయాలు కరెక్ట్ కాదని కూటమి మరియు సొంత పార్టీ నుండే ప్రశ్నించడంతో తన మాటలు వక్రీకరించారంటూ మీడియా సమావేశం పెట్టి మరీ చెప్పడం ఆశ్చర్యాన్ని గురిచేసింది. గత నెల రోజులుగా ఒక గ్రామానికి చెందిన ఒక యువకుడు పేరు బలంగా చెప్పడం పైన కూటమి స్పందనను బట్టి మాట మార్చే అవకాశం లేకపోలేదని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కడియం నర్సరీ రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి-మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** రూరల్ నియోజకవర్గం కడియపులంక గ్రామంలోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన షాపులు, షేడ్ నెట్స్, వాటర్ ప్లాంట్ ను బుధవారం మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి లు ప్రారంభించారు. నర్సరీ రైతుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నర్సరీ రైతులకు త్వరలోనే బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నర్సరీ రైతులకు నేరుగా కంపెనీల నుంచే తక్కువ ధరలకు అందుబాటులోకి తేవడంలో అసోసియేషన్ కృషి ని అభినందించారు. రాజానగరం నుండి కడియంకు మట్టిని తరలించడంలో రైతుల వ్యయభారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు .వాల్టా చట్టం, ఉచిత విద్యుత్ అంశాలను ప్రస్తావిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ‘పీఎం సూర్యఘర్’ పథకం సోలార్ విద్యుత్‌ను వినియోగించు కోవా లన్నారు . సోలార్ మోటార్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. అసోసియేషన్ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ద్వారా ‘కడియం నర్సరీ అసోసియే షన్’ (కేఎన్ఏ) బ్రాండ్ పేరిట నీటి బాటిళ్లను తయారు చేయాడాన్ని అభినందిం చారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి నర్సరీ రైతుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. అవసరం లేని పంటలు పండించి నష్టపోవద్దని రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సూచించారు. మార్కెట్ అనుసంధానం ముఖ్య మన్నారు. సబ్సిడీలు, ఉచిత విద్యుత్ కనెక్షన్లు, , కోల్డ్ స్టోరేజ్ ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యర్థ ఉత్పత్తులను ఔషధాలు, సువాసన ద్రవ్యాలను అధిక విలువ ఉత్పత్తులుగా మార్చుకోవాలని, రైతులకు శిక్షణ అందించాలని, ఆదాయం పెరుగుతుందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు బోడపాటి గోపి, కొండెపూడి రాఘవ, నాగేశ్వరరావు, రత్తయ్య, వరలక్ష్మీనాయుడు, పిల్లా శ్రీనివాస్, శేషుకుమార్, సత్యనారాయణ, రమేశ్, శివన్నారాయణ, గాదె నాగేశ్వరరావు, ప్రవీణ్ వాసు పుల్లా ఆంజనే యులు, నర్సయ్య, చంటి, గణపతి, గోవింద్, స్థానిక నాయకులు, నర్సరీ రైతులు అధికారులు పాల్గొన్నారు



# హాస్పిటల్స్, వైద్యుల సమస్యల పరిష్కారానికి చర్యలు- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఆగస్టు 13:** అసుపత్రులయాజమాన్యాల సమస్యలు, రిజిస్ట్రేషన్ లో వైద్యులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరిస్తామని, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రానున్న గోదావరి పుష్కరాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఈ అంశాలపై తన కార్యాలయంలో బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధు లు, డీఎంహెచ్ఓ, పలువురు వైద్యులతో ఆయన సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ రిజిస్ట్రేషన్‌లో ఎదురవుతున్న ఇబ్బందులు జాప్యం తదితర అంశాలను వైద్యులు ఎమ్మెల్యే వాసు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వాసు వైద్యులకు వేధింపులు, ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ ను పారదర్శ కంగా, సులభతరం అయ్యేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువె లతమన్నారు.పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఐ ఎం ఎ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, అత్యవసర వైద్య సేవలు, వైద్య బృందాల ఏర్పాటు, అవసరమైన ప్రాంతాల్లో వైద్యులను అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. పుష్కరాల వైద్య సేవలకు సుమారు 70--80 మంది ఐ ఎం ఎ వైద్యులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, అవసరమైన ప్రాంతాలను గుర్తించి రూట్ మ్యాపింగ్ చేయాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. మున్సిపల్ కమిషనర్, ఎంహెచ్ఓ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పుష్కరాలలో ప్రజలకు వైద్య సేవలను చేయలన్నారు. ఈ మేరకు ఈ నెల 19వ తేదీన ఐ ఎం ఎ ప్రతినిధులు, వైద్యులు, మున్సిపల్ అధికారులు, కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయాలని నిర్ణయించారు. వైద్యులు, ఐ ఎం ఎ, ప్రభుత్వ శాఖలు, మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు.

## 6న కళాకేంద్రంలో బహుజన మాట--పాట

**బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** స్వాతంత్ర్య సమర యోధులు, రైతు ఉద్యమ నేత, పూలే భావజాలకులు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి సందర్భంగా ఈ నెల 16 న ఆదివారం ఉదయం 10గంటలకు స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో 'బహుజన మాట--పాట' సమావేశం నిర్వహిస్తున్నట్లు బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడిత్య సమావేశంలో వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలను నేటి తరానికి తెలియజేయ డంతో పాటు బీసీ, ఓబీసీ వర్గాల సమస్యలు, హక్కులపై చైతన్యం కల్పిస్థామన్నారు.చేనేత, గీత, వృత్తి కార్మికుల సమస్యలను పరిష్కరించా లని, కుల జనగణనను అమలు చేయాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు బిసిలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం రెండుళ్లవు తున్నా అమలు చేయలేదన్నారు. జనగణ నలో కులగణన అంశం చేర్చాలని, బి.సి.లకు రక్షణ చట్టం చేయాలన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని కోరారు. స్థానిక సంస్థలలో బి.సి.లకు రిజర్వేషన్లను 52శాతం పెంచి, ఏ .బి .సి .డి .లుగా వర్గీకరించాలని శ్రీనివాస్ కోరారు. మహిళా రిజర్వేషన్లలో బి.సి. మహిళలకు సబ్-కోటా కేటాయించాలని కోరారు. ఈమేరకు సభలో చర్చించి, తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపిస్తా మన్నారు. ఇమంది కన్నారావు మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారం ఇంతవరకు నెరవేరలేద న్నారు. బిసిలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. బూడిద శరత్ మాట్లాడుతూ ఈ సమావేశానికి బిసిలతో పాటు ఎస్సీ, ఎస్టీలు విచ్చేయాలని కోరారు. ఈ సమావేశంలో పి సూర్య చంద్రరావు, పితాని కుటుంబ రావు, గుత్తుల కోటేశ్వరరావు, పెంకే శివ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ జెండాతో శాంతి ర్యాలీ






**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఆగస్టు 13;** జాతీయ జెండా మన జెండా మన గౌరవం అని ఏలూరు జిల్లా బిజెపి నాయకులు చాట్రాతి ప్రసాద్ అన్నారు. గురువారం జీలుగుమిల్లిలో 300 అడుగుల జాతీయ జెండాతో తిరంగా యాత్ర ప్రభుత్వ కళాశాల నుండి జగదంబ సెంటర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెండా పండుగ అందరి పండుగ అని వందేమాతరం మన నినాదం అని చాటిచెప్పారు. దేశభక్తి జాతీయ సమైక్యతను చాటి చెప్పాలా యాత్రను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే విధంగా జెండా పండుగ ఘనంగా నిర్వహించినందుకు పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కుంజా రమేష్, బండారు అనిల్, ఎమ్మార్వో జీ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కె వెంకటలక్ష్మి, ఎస్సై వి క్రాంతి కుమార్, వైద్యులు మణికంతేశ్వర్, చందు, పవన్, సి హెచ్ ఓ శ్రీనివాసరాజు, హెల్త్ అసిస్టెంట్ కురం ప్రసాదు, ఎల్ టి మంగ ,కళాశాల, పాఠశాల అధ్యాపక సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, విద్యార్థులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 15న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కోర్టు ప్రాంగణాల్లో వన మహోత్సవం



**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా**

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఆగస్టు 13:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా గురువారం తెలిపారు.

?పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు చేపడుతున్న ఈ మొక్కల నాటే కార్యక్రమం జిల్లాలోని అన్ని కోర్టు సముదాయాలు, న్యాయమూర్తుల నివాస గృహాల వద్ద, వివిధ న్యాయస్థాన ప్రాంగణాల్లో జరుగుతుందని ఆయన వివరించారు.పర్యావరణ సమతుల్యత కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మీడియా ప్రతినిధులు , అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, కొత్తపేట, ఆలమూరు, ప్రత్తిపాడు, ముమ్మిడివరం, తుని, అనపర్తి, రంపచోడవరం అడ్డతీగల. ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు.

## మెడికో ప్రియాంక ఘటన లో దోషులను కఠినంగా శిక్షించాలి




**పేరెంట్స్ ,టీచర్స్,స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన**

**రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 13 పెన్ పవర్,** మెడికో ప్రియాంక మృతి ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకో వాలని పేరెంట్స్ ,టీచర్స్, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ( పీటీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కొల్లాపు వేణు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో భవిష్యత్తులో ఇలాంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం వేణు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దోషులను శిక్షించాలని , బాధితురాలికి న్యాయం చేయాలని, నష్టపరిహారం పెంచాలని , నినాదాలు ఆందోళన కారులు నిరసన చేసారు.

ఈ సందర్భంగా కొల్లపు వేణు మాట్లాడుతూ, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మెడికో విద్యార్థినికే రక్షణ, న్యాయం లభించని పరిస్థితి ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రియాంక మృతి ఘటనలో వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులెవరైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నగరంలో శాంతిభద్రతలు ఘోరంగా వైఫల్యం చెందాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కేసులో అసమర్థంగా వ్యవహరించిన సిఐ బాజీ లాల్ ను సస్పెండ్ చేసి ముద్దాయిగా పరిగణించి కేసు పై సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలని కోరారు.

మాల్‌లో జరిగిన అమానుష ఘటనకు బాధ్యులైన మాల్ యాజమాన్యంపై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలనికోరారు. మహిళలు, విద్యార్థినులు, యువతకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పి టి ఎస్ ఎఫ్ స్టేట్ నాయకులు పట్నాల శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్ చౌదరి, చిట్టూరి సంధ్య చౌదరి, పీటీఎస్ఎఫ్ నక్క వెంకటరత్నం రాజు , ఎస్కే హసీనా, నీలం వెంకటేశ్వరరావు అద్దాల కుమార్ బాబు , నాయకులు, పాల్గొన్నారు

## మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా జిల్లాలో శక్తి టీంలు అవగాహన





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఆదేశాల మేరకు మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పోలీసు అధికారులు శక్తి టీం బృందాలతో కలిసి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, శక్తి టీం బృందాల అధికారులు మాట్లాడుతూ, 'శక్తి' యాప్ మహిళలు, బాలికలకు ఆపద సమయంలో తక్షణ పోలీసు సహాయం అందించేందుకు ఉపయోగ కరమైన యాప్ అని తెలిపారు. ప్రతి మహిళ, బాలిక తప్పనిసరిగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. శక్తి యాప్ అత్యవసర పరిస్థితుల్లో ఒకే క్లిక్‌తో పోలీసులకు సమాచారంతో పాటు లైవ్ లొకేషన్ షేరింగ్ సదుపాయం కూడా ఉంటుందని వివరించారు. పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని అవసరమైన సహాయం అందించగలరని తెలిపారు. యాప్ వినియోగ విధానాన్ని ప్రత్యక్ష డెమో ద్వారా విద్యార్థినులు, మహిళలకు వివరించి అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే నేరాలు, గృహ హింస, మహిళలపై వేధింపులు, సైబర్ మోసాలు ఎదురైన ప్పుడు ఆలస్యం చేయకుండా పోలీసులకు, అధికారులకు సమాచారం అందించాలనిసూచించారు. బాధితులు భయాందోళ నలకు గురికాకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, వారి భద్రతకు పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా ప్రజలకు అత్యవసర సహాయ నంబర్లపై అవగాహన కల్పించారు. డయల్ 100 / 112 -- అత్యవసర పోలీసు సహాయం, చైల్డ్‌లైన్ 1098 , చిన్నారుల రక్షణ, 181 , గృహ హింస బాధితులకు సహాయం,1091 ,మహిళలవేధింపులకు సంబంధించి సహాయం, 1930 -- సైబర్ మోసాలపై తక్షణ ఫిర్యాదు చేయాలన్నారు.మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రత కోసం శక్తి టీం బృందాలు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్, భద్రతా చర్యలను కొనసాగిస్తా యని పోలీసు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, మహిళలు, శక్తి టీం సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పి .వి. వ్యాయామ కళాశాల స్థలం కబ్జా చేసిన వైఎంవిఏ

**అక్రమ భవన నిర్మాణాన్ని అడ్డుకున్న నిర్వాహకుల పై దాడి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** సుమారు 70 సంవత్సరాలు గా స్థానిక గోదావరి గట్టున వైఎంవిఏ హాల్ వద్ద ఉన్న పోతుల వీరాస్వామి వ్యాయామ కళాశాలను 1952లో స్థాపించారని వ్యాయామ కళాశాల నిర్వాహకులు వారధి వెంకటరమణ తెలిపారు. ఈ వ్యాయామ కళాశాలలో 70 సంవత్సరాలుగా అనేక మంది క్రీడాకారులు శిక్షణ పొందారన్నారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాయామ కళాశాల స్థలంను వైఎంవిఏ హాల్ కు చెందిన కొందరు కబ్జా చేసి అక్రమ భవనం నిర్మాణం చేశారన్నారు. వ్యాయామ కళాశాల స్థలాన్ని తిరిగి తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. తమ వ్యాయామ కళాశాలలో రేంజ్లింగ్ , బాక్సింగ్ క్రీడల్లో ఔత్సాహిక క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నా మని తెలిపారు. స్కూల్ నుంచి కాలేజీ స్థాయి వరకు ఈ కళాశాలలో శిక్షణ పొందిన అనేకమంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించారన్నారు. ఈ వ్యాయామ కళాశాలకు గత 20 సంవత్సరాలుగా కరెంట్ బిల్లు తామే కట్టామని వివరించారు. కళాశాలకు చెందిన 20 మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు స్థలం లేక ఆర్యాపురం ఏబీ నాగేశ్వరరావు పార్కులో శిక్షణ ఇస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాయామ కళాశాల సమస్యపై మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ , జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ లను కలిసి సమస్య వివరించామని తెలిపారు. కబ్జా చేసిన వ్యాయామ కళాశాల స్థలాన్ని తమకు అప్పగించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రీడాకారుల తండ్రి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా ఈ వ్యాయామ కళాశాల ఉందని, బాక్సింగ్ లో శిక్షణ పొందుతున్న తమ పిల్లలు ఇండో, నేపాల్ బాక్సింగ్ మ్యాచ్ కు ఎంపికయ్యా రన్నారు. ఈ వ్యాయామ కళాశాలను కొందరు ఆక్రమించుకొని భవిష్యత్ ఉన్న క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో శ్రీనివాసరెడ్డి, శ్రీలక్ష్మి , మీసాల వీర్రాజు, వి. సుబ్ర హ్మణ్యం, సాయికిరణ్, అభిరామ్, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 15 నుంచి 21 వరకు సంగీత నృత్యోత్సవ సప్తాహం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** నగరంలోని శ్రీ త్యాగరాజ నారాయణదాస సేవాసమితి అవరణ లో ఈ నెల 15వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న సంగీత నృత్యోత్సవ సప్తాహం ను విజయవంతం చేయాలని అకాడమీ ద్వారం ద్వారం లక్ష్మీ అకాడమీ ఫర్ మ్యూజికల్ సర్వీసెస్ నిర్వాహకులు డి వెంకటరమణ, డి లక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్క్లబ్ లో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానాలకు చెందిన దాస సాహిత్య ప్రాజెక్ట్, న్యూ ఢిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో సంగీత, నృత్య కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

వారం రోజుల పాటు సంగీత, నృత్య కళారూపాలతోసాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర సాంస్కృతిక మంత్రి కందులు దుర్గేష్ ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస, గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆంధ్రప్రదేశ్ విద్య నైట్ ఆంధ్రప్రదేశ్ నైతిక విలువల కమిటీ చైర్మన్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు లు హాజరవుతారన్నారు

నేటి యువతరానికి కళలు, సాహిత్యం, సంగీతాన్ని ప్రోత్సహించే తనవంతు సహకారం ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

సంగీత నృత్యోత్సవ సప్తాహం కార్యక్రమంలో నగర ప్రజలు, కళాకారులు, అభిమానులు ,విద్యార్థులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు

## క్రీడా కారులకు తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్అభినందనలు.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 13** రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులను లయన్స్ నాయకులు అభినందించి శుభాకాంక్షలు అందిస్తూ మాట్లాడుతూ .

బాలికలు క్రీడల్లో రాణించడం అనేది వారి వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం. నేడు అంతర్జాతీయ వేదికలపై మహిళా క్రీడాకారిణులు అద్భుత విజయాలు సాధిస్తూ దేశ కీర్తిని పెంచుతున్నారు. ప్రభుత్వం కూడా ప్రోత్సాహం అందిస్తుంది అన్నారు. ఖో ఖో క్రీడలో నలుగురు విద్యార్థులు కబడ్డీ నందు ఒక్కరూ ఎంపికయ్యారు. 24 నుండి 27 వరకు తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ క్రీడాకారులు పాల్గొంటారు.. 1కే.అక్షర కో 2. కే అలేఖ్య ఖో 3.యమ్ అనురాధ ఖో 4.కే . సుప్రియ ఖో 5.యన్ . సౌమ్య కబడ్డీ.. క్రీడాకారులను, పాఠశాల సిబ్బందిని రీజియన్ ఛైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణశీరాజు అభినందించింది బహుమతులు అందచేశారు..పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు భీమవరం ఎంఈఓ అయిన నక్క శ్రీనివాస్, తాడేపల్లిగూడెం డి వై.ఈ వో.కే.రామాంజనేయులు, తాడేపల్లిగూడెం ఏమ్. ఈ. ఓ.1 శ్రీమతి శశికళ క్రీడాకారులను అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోలయన్ ఇంద్రవాణి పాఠశాల ఇన్చార్జి. ప్రధానోపాధ్యాయిని సుబ్బలక్ష్మి. రామకృష్ణ, మాధవి, కృష్ణంరాజు. రత్నకుమారి,కారుణ్య సరస్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కొండరెడ్డి యువతకు 45 రోజుల ఉచిత నైపుణ్య శిక్షణ



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** కొండరెడ్డి (ఎస్టీ) గిరిజన యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో 45 రోజుల ఉచిత నివాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు.డ్రై వాల్ ఫాల్స్ సీలింగ్ (డీడబ్ల్యూఎఫ్‌సీ) విభాగంలో నిర్వహించే ఈ శిక్షణ ఆగస్టు 17 నుంచి విజయవాడలో ప్రారంభం కానుంది. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన కొండరెడ్డి (ఎస్టీ) పురుష అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉచిత వసతి, అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఎన్ఎస్డీసీ ధ్రువపత్రం అందజేయడంతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనకు సహకరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 20 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు రూ.15 వేల వరకు ప్రారంభ వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన యువకులు ఆగస్టు 14 సాయంత్రంలోగా ఐటీడీఏ కార్యాలయం, రంపచోడవరంలో నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు శిరీష (6302131385), ఏఓ, ఐటీడీఏ (9573938533) నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని కొండరెడ్డి యువత సద్వినియోగం చేసుకుని ఉపాధి దిశగా ముందడుగు వేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ కోరారు.

## ఏపీ నిట్ బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం


### విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీన్ డాక్టర్ ఎన్.జయరామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు





**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. ఆగస్టు 13:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన, ప్రవేశాల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. ఈ విద్యా సంస్థల్లో మొత్తం 8 కోర్సులను నిర్వహిస్తుండగా మొత్తం 480 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 శాతం సీట్లును రాష్ట్ర విద్యార్థులతోను (హోమ్ స్టేట్), మిగిలిన సీట్లును ఇతర రాష్ట్రాల (ఆదర్ స్టేట్) విద్యార్థులతోను జోసా, సీ -సాబ్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇటీవల 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి జోసా నిర్వహించిన కౌన్సిలింగ్ లో 480 సీట్లుకు అలాట్మెంట్ (కేటాయింపులు) పూర్తయ్యాయి. ప్రస్తుతం సీట్ అలాట్మెంట్ పొందిన విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రాంగణంలోని రవీంద్ర కళా భారతి ఆడిటోరియానికొచ్చి తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలను పరిశీలన చేయించుకోవటంతో పాటు ఫీజులు చెల్లించి ప్రవేశాలు పొందుతున్నారు. ఈ ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు వరకు కొనసాగనుంది. అయితే ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి తరలివస్తున్న విద్యార్థులకు అడ్మిషన్ల విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, గందరగోళానికి గురికాకుండా ఏపీ నిట్ డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ప్రాంగణానికి తరలివస్తుండటంతో ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. మొదటి రోజు మొత్తం 50 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. అడ్మిషన్లు పొందిన మొదటి ముగ్గురు విద్యార్థులకు ఎం.లీనాప్రియా (సీఎస్ఈ), జె.అనిరుద్ (సివిల్), బి.జశ్విన్ రాయ్ (సీఎస్ఈ) లకు అడ్మిషన్ లెటర్లను డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్, అడ్మిషన్లు అధికారి డాక్టర్ కృష్ణమూర్తి, అసోసియేట్ డీన్లు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ ఏ.కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.





## గొర్రెల లక్ష్మీనారాయణ గారి 14వ వర్ధంతి సందర్భంగా. పలు సేవ కార్యక్రమాలు.







**తాడేపల్లిగూడెం. పెన్1పవర్. ఆగుట్ట 13** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్..

గొర్రెల శ్రీధర్, గొర్రెల సురేష్ ఆధ్వర్యంలో ఈరోజు తాడేపల్లిగూడెం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా స్థానిక 17వ వార్డు, విశ్వదుర్గేశ్వరి పేటలో గొర్రెల లక్ష్మీనారాయణ ప్రాథమిక పాఠశాలనందు చిన్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. మరియు స్కూలుకు గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ తరపున మైక్ సెట్ మరియు రెండు సీలింగ్ ఫ్యాన్లు బహుకరించారు. స్థానిక 17వ వార్డులో ఉన్నటువంటి.. కల్వరి గిరి మినిస్ట్రీస్ చర్చి నందు.. పేద క్రైస్తవ మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెంటపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న పాల్గొన్నారు. అలాగే స్థానిక రేలంగి చిత్ర మందిర్ సెంటర్.. గొర్రెల సూరన్న కాంప్లెక్స్ వద్ద గొర్రెల లక్ష్మీనారాయణ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించి అనంతరం రిక్షా కార్మికులకు, జట్టు కార్మికులకు బట్టలు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తాడేపల్లిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పట్నాల రాంపండు, తెలుగు యువత అధ్యక్షులు ఎరుబండి సతీష్ పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం, జగ్గన్నపేట గ్రామంలో గొర్రెల లక్ష్మీనారాయణ వ్యవసాయ క్షేత్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలతో కుటుంబ సభ్యులు ముందుగా ఘనంగా నివాళు లర్పించి.. అనంతరం లక్ష్మీనారాయణ తో పాటు ఉండేటటువంటి వారి స్నేహితులకు, రైతులకు, మరియు వారి వ్యవసాయ క్షేత్రంలో పనిచేసేటువంటి

రైతు కూలీలకు, బంధుమిత్రులందరికీ కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అలాగే గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ సభ్యులు, గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు, గొర్రెల శ్రీధర్ మిత్ర బృందం సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కాపు యువత అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు మారిశెట్టి అజయ్ బాబు జన్మదినం సందర్భంగా అజయ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 13.** పశ్చిమ గోదావరి జిల్లా కాపు యువత అధ్యక్షులు మరియు జనసేన పార్టీ నాయకులు మారిశెట్టి అజయ్ బాబు జన్మదినం సందర్భంగా అజయ్ బాబు యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో భాగంగా సవితృపేటలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మ వారి ఆలయం నందు ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం ఆలయ ప్రాంగణం నందు మరియు తణుకు రోడ్డు కాల్వ గట్టుపై మొక్కలు నాటి తదుపరి పడాల వృద్ధాశ్రమం నందు అన్నదానం చేసిన తర్వాత కుష్ఠు రోగుల కాలనీలో బిర్యానీ పేకెట్స్, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అజయ్ బాబు యువసేన నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ మారిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ తమ నాయకుడు జన్మదినం సందర్భంగా అజయ్ బాబు యువసేన ఆధ్వర్యంలో ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అలాగే అజయ్ బాబు ఆయు రారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు ఇలాంటి పుట్టిన రోజులు చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అధిరోహించడం ఖాయమన్నారు. కాపు యువ నాయకులు వున్నమట్ల లోకేష్ , పాలూరి శేషు, తోట కిరణ్ లు తమ నాయకుడు అజయ్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి తమతమ సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యర్రబోలు ప్రసాద్, పప్పొప్పుల దుర్గా ప్రసాద్, కనుమూరి పోసిబాబు, గవ్వా భాస్కర్, వాసా రమేష్, కళ్యాణం వెంకట్, సవితృపేట యూత్, జువ్వలపాలెం యూత్, గాంధీ బొమ్మ సెంటర్ యూత్, వీకర్స్ కాలనీ యూత్, ఈవిఎం సెంటర్ యూత్, గణేష్ నగర్ యూత్, కడకట్ల యూత్, నవాబ్ పాలెం యూత్, కొత్తూరు యూత్ మరియు ఇంకా అనేక మంది పాల్గొన్నారు.

# అర్బన్, రూరల్ నియోజక వర్గాల్లో పోలింగ్ కేంద్రాల తనిఖీ

**జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాధవీలత**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 13:**తూర్పు గోదావరి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు జాబితా పరిశీలకులు కె. మాధవీలత గురువారం రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కె మాధవీలత , బూత్ స్థాయి అధికారులు ఓటరు జాబితా పరిశీలన, మార్పులు– చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు తదితర ప్రక్రియలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్న తీరును ఆమెసమీక్షించారు.

అర్బన్ నియోజకవర్గంలోని గోపాల్నగర్ పుంత పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్ నెం.155ను మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా సమక్షంలో పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్ల సంఖ్య, సర్ పై ఓటర్లకు అవగాహన , ఇంటింటి పరిశీలన పురోగతి ఎలా ఉందో బి ఎల్ ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు మార్పులు, చేర్పులు, తొలగింపులు, సవరణలపై స్పష్టమైన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రూరల్ నియోజక వర్గంలోని హుకుంపేట పోలింగ్ స్టేషన్ నెం.100ను జిల్లా రెవెన్యూ అధికారి/ రూరల్ ఈ ఆర్ ఓ ఎస్. భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ (రూరల్) శ్రీనివాస్లతో కలిసి సందర్శించి సర్ పురోగతిని సమీక్షించారు. సర్ మొబైల్ యాప్ ద్వారా బి ఎల్ ఓ లు డేటాను అప్లోడ్ కూడా పరిశీలించారు.ఈ పర్యటన లో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, రూరల్ ఎస్. భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ (రూరల్) శ్రీనివాస్, ఎంపిడిఓ ఆర్మ్ స్ట్రాంగ్, సంబంధిత ఎన్నికల అధికారులు, సూపర్వైజర్లు బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణలో తప్పులు లేకుండా చూడాలి





**గంగవరం /మారేడుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 13:** రంపచోడవరం నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల ఓటర్ జాబితా పరిశీలకులు వి. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు.గురువారం మారేడుమిల్లి మండలంలోని మారేడుమిల్లి గ్రామం పోలింగ్ కేంద్రం నంబర్ 179, కుట్రవాడ గ్రామంలోని పోలింగ్ కేంద్రం నంబర్ 172ను ఆయన పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య, ఓటర్లకు కల్పిస్తున్న అవగాహన, ఓటర్ల మార్పులు, చేర్పుల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. బీఎల్వోలు సంబంధిత మొబైల్ యాప్లో వివరాలను సక్రమంగా అప్లోడ్ చేస్తున్నారా లేదా పరిశీలించారు. అర్హులైన వారికి ఓటరు నమోదులో ఎలాంటి జాప్యం జరగకుండా, జాబితాలో తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను ఒకటికి రెండుసార్లు నిర్ధారించి, గ్రామ పెద్దలను సంప్రదించి పంచనామా నిర్వహించిన అనంతరం జాబితా నుంచి తొలగింపునకు ప్రతిపాదించాలని సూచించారు.

**ఏకలవ్య పాఠశాల తనకి**

అనంతరం రంపచోడవరం మండలం పెద గెద్దాడ గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలను స్పష్టంగా బోధించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పక్కాగా అమలు చేసి, విద్యార్థులకు ప్రతిరోజూ వేడి వేడి ఆహారం అందించాలని ఆదేశించారు.తరగతి గదులు, వంటశాల, స్టోర్ రూమ్, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించడంతో పాటు విద్యార్థులతో మాట్లాడి బోధన, ఆహారం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, రంపచోడవరం ఆర్డీవో కె. స్వాతి, తహసీల్దార్ అమ్మాజీ, డిప్యూటీ తహసీల్దార్ దొరకయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా హర్ ఘర్ తిరంగా ర్యాలీ





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించడంతో పాటు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం రంపచోడవరంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సుమారు 350 మీటర్ల పొడవున భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, ఓఎస్డీ జావలి, ఆర్డీఓ కె. స్వాతి, డీఎస్పీ అశ్రఫ్ అలీతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాలీ దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహభరితంగా సాగిందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటాలని కోరారు. జాతీయ జెండాపై గౌరవం, దేశభక్తి భావనలను ప్రతి ఒక్కరిలో పెంపొందించేందుకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 14 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. మొక్క రోజురోజుకు ఎదిగినట్లే మన దేశం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. పోలవరం జిల్లాలోని 12 మండలాల్లో స్వచ్ఛమైన గ్రామాలు, ఆరోగ్యకరమైన సమాజం, విద్యావంతమైన కుటుంబాలు, అవినీతిరహిత పరిపాలన కోసం కృషి చేస్తానని తెలిపారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తానని, గిరిజన హక్కులు, అటవీ హక్కులు, భూమి హక్కులు, రాజ్యాంగం కల్పించిన రక్షణలకు గౌరవం ఇస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. గిరిజన చట్టాల పరిరక్షణతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం కల్పించేందుకు కట్టుబడి ఉంటానన్నారు.

అనంతరం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'స్వర్ణాంధ్ర--2047, విజన్–-2047' లక్ష్యాల సాధనలో భాగస్వాములు అవుతామని అధికారులు, విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాల్సిన విధానంపై జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, ఓఎస్డీ జావలి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు రుక్మండయ్య, షేక్ అహ్మద్ షరీఫ్, డీఈఓ జి. శ్రీరామ్ మూర్తి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంప్రసాద్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. ఉమా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, డీడీఓ వెంకటనారాయణ, ఏపీవో జనరల్ డీఎన్వీ రమణ, జిల్లా మలేరియా అధికారి భాస్కర్, తహసీల్దార్ సిహెచ్. బాలాజీ, ఎంపీడీఓ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ హరిబాబు, డీసీహెచ్ఎస్ సాంబశివరావు, డాక్టర్ నీలిమ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిర్మల, డీఈ నాగరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సబ్ఇన్స్పెక్టర్ రమేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పరిపాలన అధికారులు ఏ. సత్యనారాయణ, ఎర్రం శెట్టి రాజు, హెచ్డీఎఫ్సీ మేనేజర్ తీగల మురళీకృష్ణ అలాగే పీడీలు, పీఈటీలు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# ఉపాధి నిధులు మళ్లింపుపై సిపిఎం మండిపాటు...

**నిధులు సాధించకపోతే భారీ ఆందోళన తప్పదన్న సిపిఎం**

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు13.** రంపచోడవరం ఏజెన్సీ అభివృద్ధికి కేటాయించాల్సిన ఉపాధి హామీ మెటీరియల్ నిధులు పక్కదారి పడుతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది ఏజెన్సీ ప్రాంతంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.గత రెండేళ్ల నిధులపై కలెక్టర్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రోడ్లు,డ్రైనేజీలు,అంగన్వాడీ భవనాల కోసం నిధులు మళ్లిస్తే సహించబోమని,లేకుంటే కూనవరం నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు,మడకం నాగమణి, తెల్లం తమ్మయ్య,కన్నయ్య, జోగయ్య,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




## జాబ్ మేళాలో 52 మందికి ఉద్యోగాలు



**పెన్ పవర్, ఉంగుటూరు, ఆగస్టు 13:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సహకారంతో గురువారం ఉంగుటూరులోని క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 161 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారిలో 52 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే సోదరులు పత్సమట్ల భీమరాజు, కూటమి నాయకులతో కలిసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి జాబ్ మేళాలను నిర్వహిస్తూ ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## ఆటపాటలతో చిన్నారుల్లో సమగ్ర వికాసం

**జ్ఞానజ్యోతి శిక్షణా తరగతుల్లో వనరుల వ్యక్తి కమల్ కుమార్**





**పెన్ పవర్, ఉంగుటూరు, ఆగస్టు 13:**అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తమ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని వనరుల వ్యక్తి కూన కమల్ కుమార్ సూచించారు. భీమడోలు ప్రాజెక్టు పరిధిలోని ఉంగుటూరు మండల అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు మూడో రోజు గురువారం ఉంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కమల్ కుమార్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య చిన్నారుల భవిష్యత్కు బలమైన పునాది అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటలు, పాటలు, కథలు, గేయాలు వంటి సృజనాత్మక బోధనా విధానాల ద్వారా చిన్నారులకు విద్యను అందించాలని సూచించారు. శిక్షణా శిబిరాల్లో నేర్చుకున్న వినూత్న పద్ధతులను కేంద్రాల్లో అమలు చేయడం ద్వారా చిన్నారుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంపొందుతుందని తెలిపారు.

నూతన విద్యా విధానానికి అనుగుణంగా సృజనాత్మక బోధనతో చిన్నారుల్లో మానసిక, శారీరక పరిపక్వతతో పాటు సమగ్ర వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు రూపొందించిన సృజనాత్మక చిత్రపటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దా రాజా రవీంద్రకుమార్, చేబ్రోలు సెక్టార్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష రంగంలో భారత విజయాలు యువతకు స్ఫూర్తిదాయకం

**ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం--2026**



**గండేపల్లి పెన్ పవర్ (సూరంపాలెం), ఆగస్టు 13:** భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో సాధించిన అపూర్వ విజయాలను స్మరించుకుంటూ, యువతలో శాస్త్రీయ ఆలోచనా విధానం, సాంకేతిక నైపుణ్యం, పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో ఆదిత్య విశ్వవిద్యాలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం--2026ను ఘనంగా నిర్వహించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో, ఐఈఈఈ సిగ్నల్ ప్రాసెసింగ్ సొసైటీ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్, ఐఈఈఈ వైజాగ్ బే సెక్షన్ కామ్సాక్ జాయింట్ చాప్టర్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయంతో పాటు ఐడియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్ఆర్ఐ యూనివర్సిటీ, కేఎల్ యూనివర్సిటీ, సర్ సి.ఆర్. రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తదితర విద్యాసంస్థలకు చెందిన సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఈఈఈ వైజాగ్ బే సెక్షన్ కామ్సాక్ జాయింట్ చాప్టర్ వైస్ చైర్, విష్ణు ఉమెన్స్ యూనివర్సిటీ ఈసీఈ ప్రొఫెసర్ డాక్టర్ తెర్లపు సుధీర్ కుమార్ హాజరయ్యారు. భారత అంతరిక్ష రంగంలో సాధించిన విజయాలు కేవలం సాంకేతిక పురోగతికి ప్రతీకలు మాత్రమే కాకుండా, దేశ యువతలోని శాస్త్రీయ స్ఫూర్తి, పట్టుదల, స్వదేశీ సాంకేతిక సామర్థ్యం, ఆవిష్కరణ శక్తికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.అంతరిక్ష సాంకేతికతలో సిగ్నల్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ సుధీర్ కుమార్ వివరించారు. ఉపగ్రహ కమ్యూనికేషన్, రాడార్, శాటిలైట్ ఇమేజింగ్, రిమోట్ సెన్సింగ్, టెలిమెట్రీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ విజన్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలకు సిగ్నల్ ప్రాసెసింగ్ వెన్నెముకగా పనిచేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఏఐ ఆధారిత పోస్టర్ ప్రజెంటేషన్, మోడల్ ప్రజెంటేషన్, ఆధునిక అంతరిక్ష పరిజ్ఞానంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్. జానకీదేవి, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డాక్టర్ వి. శ్రీనివాసరావు, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జి. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# రైతులకు యూరియా పంపిణీ.. సంక్షేమ పథకాలపై అవగాహన





**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 13**: పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం మోహనాపురం గ్రామంలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. గురువారం గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు అవసరమైన యూరియాను అందజేశారు. అనంతరం మోహనాపురం గ్రామంలోని 32, 33వ బూత్ పరిధిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని నాయకులు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా గణనీయంగా కొనసాగుతున్నాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల టీడీపీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, క్లస్టర్ ఇన్‌చార్జి దుమ్ముల భాను ప్రకాష్, మాజీ జెడ్పీటీసీ మద్దిటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, సీనియర్ నాయకులు బుర్రె రాములు, బూత్ ఇన్‌చార్జీలు బొగ్గుల సత్తిబాబు, బుర్రె రాజా, యాట్ల రమేష్ రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతూరులోనే వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలి

**రాజమండ్రి వెళ్లాల్సి రావడంతో ఆటో కార్మికులకు తీవ్ర ఇబ్బందులు**





**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 13:** చింతూరు మండలంలో జూలై నెల నుంచి వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలు నిలిపివేయడంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక మండలాలకు చెందిన వాహనదారులు ఫిట్‌నెస్ కోసం రాజమండ్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫిట్‌నెస్ పరీక్షల కోసం రాజమండ్రికి వెళ్లాలంటే సుమారు 140 కిలోమీటర్లు ప్రయాణించడంతో పాటు, తిరిగి మరో 140 కిలోమీటర్లు రావాల్సి వస్తోందని ఆటో యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘాట్‌రోడ్డు మార్గంలో ప్రయాణించాల్సి ఉండటంతో సమయం, ఇంధన ఖర్చులతో పాటు వాహనదారులకు అదనపు భారం పడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో చింతూరు మండలంలోని ఆటో యూనియన్ సభ్యులు కలిసి ఆర్టీఓ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చల్లారావును కలిసి తమ సమస్యలను వివరించారు. చింతూరు సబ్ డివిజన్ పరిధిలోనే వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. చట్టి, చింతూరు, చిరుమూరు తదితర ప్రాంతాలకు చెందిన ఆటో యూనియన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్థానికంగానే ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించడం ద్వారా నాలుగు మండలాల వాహనదారులకు ప్రయోజనం కలుగుతుందని కోరారు.

# కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి...

- ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం
- రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు



**కూనవరం,పెన్ పవర్, ఆగస్టు13.** నిరంతరం ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్నామని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు అన్నారు. కోతులగుట్ట గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న రంపచోడవరంఎమ్మెల్యేకు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టుఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు 100 శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీహెచ్‌సీలలో సెక్యూరిటీ సిబ్బంది,4వ స్టాఫ్ నర్సును నియమించాలని, కూనవరం పీహెచ్‌సీలో సిబ్బందిని భర్తీ చేయాలని,చింతూరు ఐటీడీఏ పరిధిలోని 10 పీహెచ్‌సీల్లో ఖాళీగా ఉన్న యూడీసీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పలుమార్లు వినతులు,ధర్నాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, త్వరలో కాంట్రాక్టు ఉద్యోగులతో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తాటి రామకృష్ణ,పి.దేవి ప్రసన్న, సిహెచ్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ కరస్పాండెంట్ నియామకానికి చర్యలు






**గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణపై సమీక్ష**

**డిజిటల్ సేవల వినియోగంలో గ్రామీణ యువత ముందంజ**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 13:** పోలవరం జిల్లాలోని మారుమూల గ్రామాలకు సైతం బ్యాంకింగ్ సేవలను చేరువ చేయడంతో పాటు ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ కరస్పాండెంట్‌ను నియమించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ బ్యాంకర్లను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంచేందుకు బ్యాంకులు, ఐటీడీఏ, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కన్వీనర్‌గా జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. డీసీసీ, డీఎల్‌ఆర్‌సీ అజెండా అంశాలతో పాటు గ్రామీణ బ్యాంకింగ్ సేవలు, బ్యాంకింగ్ కరస్పాండెంట్ల నియామకం, ఆర్థిక చేర్పింపు, పీఎం జన్‌ధన్ ఖాతాలు, రుణాల పంపిణీ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండమొదలు వంటి మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యావంతులైన యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారిని బ్యాంకింగ్ కరస్పాండెంట్లుగా ఎంపిక చేసి తగిన శిక్షణ అందించాలని సూచించారు. బ్యాంకింగ్ సేవల కోసం గ్రామీణులు, రోజువారీ కూలీలు దూర ప్రాంతాలకు వెళ్లి సమయం, కూలి డబ్బులు కోల్పోతున్నారని, అందువల్ల గ్రామస్థాయిలోనే బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ సాంకేతికత వినియోగంలో గ్రామీణ యువత వేగంగా ముందుకు వస్తోందని, సోషల్ మీడియా, వాట్సాప్, ఈమెయిల్‌తో పాటు ఏఐ సాధనాలను కూడా వినియోగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. సరైన ప్రోత్సాహం అందిస్తే ప్రభుత్వ, బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో గ్రామీణ యువత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

**రుణాల పంపిణీలో లక్ష్యానికి మించి పురోగతి**

2025--26 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్య రంగాల రుణాల లక్ష్యం రూ.410 కోట్లు కాగా, రూ.466.85 కోట్ల రుణాలను పంపిణీ చేసి 113.86 శాతం పురోగతి సాధించినట్లు సమావేశంలో వెల్లడైంది. మొత్తం రుణాల పంపిణీలో రూ.635 కోట్ల లక్ష్యానికి గాను రూ.703.42 కోట్లు పంపిణీ చేసి 110.77 శాతం సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. పీఎం జన్‌ధన్ యోజన కింద 31 మార్చి 2026 నాటికి వాణిజ్య బ్యాంకుల్లో 3,11,954 ఖాతాలు, సహకార బ్యాంకుల్లో 4,656 ఖాతాలు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో 1,02,382 ఖాతాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఖాతాకు ఆధార్ అనుసంధానం, రూపే కార్డు జారీ, ఖాతాల క్రియాశీలతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఏర్పడిన గుర్తేడు మండల కేంద్రంలో ఎస్‌బీఐ శాఖ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రూ.20 చెల్లింపుతో రూ.2 లక్షల వరకు బీమా ప్రయోజనం కల్పించే పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు యువత, మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందించాలని, ఆహార ఉత్పత్తులు తయారు చేసే మహిళా సంఘాలను ప్రోత్సహించాలని సూచించారు. పాడి పరిశ్రమ, మత్స్య సంపద, వ్యవసాయ రుణాలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా 60 శాతం వరకు సబ్సిడీతో రుణాలు పొందే అవకాశాలపై మత్స్య రైతులకు అవగాహన మేళా నిర్వహించాలని సూచించారు. పోలవరం జిల్లాలో సుమారు 90 వేల మంది మహిళా సంఘ సభ్యులు ఉన్నందున, నిబంధనల ప్రకారం వారికి రుణ సౌకర్యాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాదారులకు పంట రుణాల పరిస్థితిపై కూడా సమీక్షించారు. జిల్లాలోని 836 గ్రామాల్లో ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడం ద్వారా బ్యాంకులు ప్రజల్లో విశ్వాసం, మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రీజినల్ బ్యాంక్ మేనేజర్లు నిర్మల జ్యోతి, సతీష్, ప్రసాద్ రావు, కిరణ్ కుమార్, నాబార్డ్ మేనేజర్ చక్రధర్, ఎల్‌డీఎం ప్రదీప్, కన్వీనర్ గొర్లె బుజ్జిబాబు, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ రత్నాకర్ రావు, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ అహ్మద్ షరీఫ్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, పీహెచ్‌ఓ నరేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, చిన్న పరిశ్రమల అధికారి శ్రీనివాసరావు, క్లస్టర్ అధికారి కె. శ్రీనివాస్, డీపీఎం జి. నాగభూషణరావు, హెచ్‌డీఎఫ్‌సీ మేనేజర్ తీగల మురళీమోహన్, ఏపీపీఎంలు సూరిబాబు, కిషోర్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సూక్ష్మ, లఘు పరిశ్రమలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆవిష్కరించారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఎమ్మెల్యే శిరీష దేవి నేతృత్వంలో తిరంగా యాత్ర...








**జాతీయ జెండా చేతబట్టి ద్విచక్ర వాహనాలపై ఎమ్మెల్యే భారీ ర్యాలీ**

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు13.** దేశభక్తిని చాటుతూ కూనవరం మండలం త్రివర్ణ పతాకాలతో కాషాయ, తెలుపు,ఆకుపచ్చ రంగులతో కళకళలాడింది. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం కూనవరం మండలంలో భారీ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను చేతబట్టిర్యాలీని ప్రారంభించారు. తెదేపా మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో జగ్గవరం క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రం వరకు ద్విచక్ర వాహనాలపై కూటమి నాయకులు,కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతా కి జై నినాదాలతో ప్రాంతమంతా మారుమోగింది.

అనంతరం భాస్కర టాకీస్ నందు పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ,ఎంతోమంది దేశభక్తులు ప్రాణ త్యాగాలు చేయడంతోనే నేడు మనం స్వేచ్ఛగా ఉన్నాం. వారి త్యాగ ఫలితంగానే మనం 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రతి ఒక్కరూ దేశం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు బీఎస్సీలో అక్రమాలు జరిగాయని చేస్తున్న ఆరోపణలను ఆమె తోసిపుచ్చారు. నా కుటుంబంలోనే నలుగురు బీఎస్సీ చదివారు ఉన్నారని,ఎమ్మెల్యే అయి ఉండి కూడా ఒక్కరికి కూడా సీటు రాలేదని తెలిపారు. అక్రమాలు జరిగి ఉంటే మా కుటుంబానికి సీటు వచ్చేది కదా అని ప్రశ్నించారు. ఇంటింటికి వెళ్లి పార్టీ అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నీకోసమే మన నాయకుడు అహర్నిశలు శ్రమిస్తున్నాడని,రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోడే రామయ్య,పోడియం అప్పారావు,చెలికాని ఉమా, శ్రీమంతుల సతీష్,సోమక సత్యనారాయణ,జనసేన వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, దాసరి నరేంద్ర,హేమంత్ గాంధీ,బద్రి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్రపెండలం సాగులో మెలుకువలు పై రైతులకు అవగాహనా.





**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 13:-** కర్రపెండలం సాగులో శాస్త్రీయపద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడిని సాంచుకునే విధానాలపై ఉద్యాన పరిశోధనా కేంద్రం, పెద్దాపురం శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారులు మల్లవరంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అఖిలభారత సమన్వయ దుంప పంటల పరిశోధనా కేంద్రం - ఎస్ సి ఎస్ పి పథకం లో భాగంగా గోకవరం మండలంలో మల్లవరం గ్రామ దళిత రైతుల కృషిని ప్రోత్సహిస్తూ కర్రపెండలం విత్తన కర్ర బ్యాటరీ స్ప్రేయర్లు,వేప నూనె (1లీటరు), పొటాష్ (1 లీటరు) మరియు నానో డిఎపి (1లీటరు) లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పి. సునీత, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి కర్ర పెండలంలో చీడపీడల నివారణ గురించి మాట్లాడగా, డా.పి.అవని,శాస్త్రవేత్త శాస్త్రీయ పద్ధతిలో సాగు విధానాలను సూచించారు. ఈకార్యక్రమంలోకోరు కొండ సహాయ వ్యవసాయ సంచాలకులు డి. శ్రీనివాసరావు, గోకవరం మండలం వ్యవసాయ అధికారిణి రాజ రాజేశ్వరి, ఉద్యానశాఖ,వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు సుమారు యాభై రైతులు పాల్గొన్నారు.

**ఎల్నినో సమయంలో కసావా సాగు మెళుకువలు:--**

ఉద్యాన పరిశోధనా స్థానం, పెద్దాపురం నిర్వహిస్తున్న 'ఎల్ నినో క్షేత్ర సందర్శన మరియు అవగాహన కార్యక్రమాల'లో భాగంగా డా.పి.సునీత,సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి, డా.పి.అవని, శాస్త్రవేత్త, కలిసి మల్లవరం గ్రామం రైతు పొలంలో ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్ ని నో వల్ల కర్రపెండలం సాగులో కలగ బోయే ప్రభావాలను వివరించి, వాటిని తక్కువ ఖర్చుతో పంట నష్టం రాకుండా ఎలా కాపాడుకోవచ్చో అనే విషయాన్ని రైతులకు వివరించారు.

## పర్యావరణ పరిరక్షణపై యువత కు అవగాహన కల్పించాలి.






**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 13:**-పరిరక్షణపై యువత లో అవగాహన పెంపొందించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్-ఈస్ట్ గోదావరి (ఏపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పఖ్వాడా-2026 కార్యక్రమాన్ని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ కోరుకొండ నందు నిర్వహించినట్లు తూర్పుగోదావరి మై భారత్ వాలంటీర్ కసిరెడ్డి శాంతికుమారి వెంకటేష్ గోకవరం లో మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమం ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న దీనిలో భాగంగా కళాశాల విద్యార్థులు,యువతకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్యకరమైన జీవన విధానం పై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం,తడి-పొడి వ్యర్థాలను వేరుచేయడం, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. 'క్లీన్ ఇండియా-గ్రీన్ ఇండియా-హెల్తీ ఇండియా' సందేశంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రభావతి, తూర్పుగోదావరి మై భారత్ వాలంటీర్ కసిరెడ్డి శాంతికుమారి వెంకటేష్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.ం

# శిథిలావస్థలో కొండపల్లి అంగన్వాడీ కేంద్రం



- నూతన భవన నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలి
- పీసా గ్రామసభ ఆధ్వర్యంలో నిరసన

**గంగవరం/రాజవొమ్మంగి, పెన్ పవర్:** పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పీసా గ్రామసభ ఉపాధ్యక్షుడు కోటం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు నిరసన చేపట్టారు.అంగన్వాడీ కేంద్రం భవనం ప్రమాదకర స్థితికి చేరుకోవడంతో ప్రస్తుతం కేంద్రాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. అయితే అద్దె భవనంలోనూ తగిన స్థలం, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోటం వెంకటేశ్వరరావు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, ప్రీ-స్కూల్ విద్యతో పాటు గర్భిణీలు, బాలింతలకు అవసరమైన సేవలు అందుతున్నాయని అన్నారు. ఇలాంటి కీలకమైన కేంద్రానికి సురక్షితమైన సొంత భవనం లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు."అధికారులు ఇకనైనా సమస్యపై నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలి. నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి. అప్పటి వరకు అద్దె భవనంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి" అని కోటం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

చిన్నారుల భవిష్యత్తు, బాలింతలు, గర్భిణీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ నిరసనలో పీసా గ్రామసభ సభ్యులు మడకం సత్యనారాయణ, కోటం సుబ్బారావు, బీరబోయిన రాజేశ్వరి, మాజీ వార్డు సభ్యురాలు కుంజం నూకరత్నం, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భూపతిపాలెం ప్రాజెక్టు రైతుల సమస్యలపై 17న విస్తృత సమావేశం

- సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి
- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత రామారావు





**గంగవరం, పెన్ పవర్ ఆగష్టు 13**: భూపతిపాలెం ప్రాజెక్టు రిజర్వాయర్ ద్వారా ప్రతి రైతు పంట పొలానికి సాగునీరు అందించాలని, ప్రాజెక్టు పంట కాలువల మరమ్మతులకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత రామారావు డిమాండ్ చేశారు. గంగవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు పల్లాల కృష్ణారెడ్డి అధ్యక్షతన భూపతిపాలెం ప్రాజెక్టు రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లోత రామారావు మాట్లాడుతూ భూపతిపాలెం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు 'జలధార--జలహారతి' పథకాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. భూపతిపాలెం ప్రాజెక్టు పరిధిలోని రైతులకు సాగునీరు అందించే విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మండల పరిషత్ అధ్యక్షుడు పల్లాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రంపచోడవరం, గంగవరం మండలాల్లో సాగునీరు అందక నారుమడి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో కురిసే పరిస్థితి లేకపోవడంతో రైతుల జీవనం పూర్తిగా భూపతిపాలెం ప్రాజెక్టుపైనే ఆధారపడి ఉందన్నారు. ప్రాజెక్టు ఉన్నప్పటికీ సాగునీరు అందకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతులతో జరిగిన చర్చల్లో ఈ నెల 17వ తేదీన భూపతిపాలెం ప్రాజెక్టు రైతులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి గ్రామం నుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను సమావేశంలో వివరించాలని కోరారు. సాగునీరు పొందేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చించి, సమస్య పరిష్కారానికి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, జిల్లా నాయకులు తీగల శ్రీనివాస్, సాదాల విద్యాసాగర్ రెడ్డి, వివిధ గ్రామాల పెద్దలు సారపు తమన్న దొర, కోసు ప్రసాద్, కొనుతూరి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పట్టించుకోనిఎమ్మెల్యే



**-వై.సి.పి.పార్టీమండలనాయకులుకార్యకర్తలు**
**-ఇంటింటికితిరిగేకార్యక్రమంపేరుకుమాత్రమే పెట్టారని,వై.సి.పి.పార్టీఆరోపణ**
**-ప్రజలనుండి,ప్రజాసమస్యలు,వినతులుఎక్కడ తీసుకోలేదు.అంటున్న,వై.సి.పి**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.13** మండలంలోనిరేఖపల్లి,గ్రామంలోగురువారంవై.సి.పి. మండలకన్వీనర్,మాదిరెడ్డిసత్తిబాబు,ఇంటివద్దవై.సి. పి.మండలవైస్ ,ప్రెసిడెంట్,బంధంరాజుఅధ్యక్షతనలో వైస్సార్సీపీ,మండలనాయకులుసమావేశంఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలోమండలకన్వీనర్ మాదిరెడ్డిసత్తిబాబు,మాట్లాడుతూ కూటమిపార్టీఎమ్మె ల్యేమిర్యాలశిరీషదేవి ,గడిచినరెండేళ్లపాలనలోతెలుగు దేశంపార్టీ,అభివృద్ధిఇంటింటికి,ప్రచారంకార్యక్రమానికి రావడంజరిగిందని, ఇంటింటికితిరిగేకార్యక్రమం పేరుకుమాత్రమేపెట్టారని,తెలుగుదేశంపార్టీకు, సంబంధించినఒకరుఇద్దరు,కార్యకర్తలఇంటికి మాత్రమే,వెళ్లిరెండు మూడుచోట్ల ఒకరిద్దరిని పార్టీలోకిచేర్చుకోవడంజరిగిందనిటేకులూరు, కొక్కిరిగూడెం,ములకనపల్లి,కుందులూరు,రామవరంపంచాతీలకుసంబంధిన,కార్యకర్తలువైస్సార్సీపీ,మండలకమిటీదృష్టికితీసుకురావడంజరిగిం దని,స్పష్టంచేశారు. రాజుపేట,వడ్డిగూడెం,తదితర పంచాయతీల లోపర్యటించారు.ప్రజాసమస్యలు ప్రజలనుండి,వినతులుఎక్కడతీసుకోలేదని,సమస్యలుచెప్పుకోవడానికి,వచ్చినబాధితులతోకనీసం మాట్లాడలేదనిబాధితులుఅన్నారనివివరించారు. పెదమట్టపల్లినుంచినరసింగపేట,చింతూరుమీద ు గావెళ్లేప్రధానరహదారిసమస్యచెప్పుకోవడానికి,వ చ్చినకుందులూరుగ్రామపంచాయతీకిసంబంధించి నగ్రామస్తులతోకనీసంమాట్లాడలేదని,స్థానికగ్రామస్థ లుమండలకమిటీదృష్టికి తీసుకువచ్చారని,వారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్,పార్టీకి సంబంధించిన,కార్యకర్తలు నాయకులుఎవరుపార్టీమారలేదని,వారన్నారు.ఎమ్మె ల్యే,పర్యటనకారణంగాఆయాగ్రామాలప్రజలకు కొంత మేరకు అయినాసమస్యలుతీరుతాయని,అనుకున్నారు అలాంటివారికీనిరాశఎదురైదని,వారుఆరోపించారు. ఈకార్యక్రమంలోఆర్.టి.ఐ.విభాగంజిల్లాఅధ్యక్షులు బొడ్డుసత్యనారాయణ,జిల్లాఅధికారప్రతినిధిచికాల బాలకృష్ణ,ఎస్సీ సెల్,నాయకులు చీమలకాంతారావు, మహిళావిభాగం మండలనాయకులు,గుంటనపల్లి చైతన్య,గుజ్జారాజేశ్వరి,తెల్లంకన్నారావు,మడకం రాము ముడివిలచ్చయ్య, ముత్తయ్య,కుంజాదులయ్య,కొక్కిరే భద్రయ్య, కొక్కిరివెంకటేష్,తదితరులుపాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షుల సమావేశం





**చింతూరు,పెన్ పవర్ ఆగష్టు 13:** బీజేపీ పోలవరం జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోలవరం జిల్లా ఇన్చార్జి గాదె శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలవరం జిల్లా అధ్యక్షులు ఈక బుల్లికొండల దొర, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుంజ నారాయణమ్మ, సీనియర్ నాయకులు నోము రామారావు, కురుసం సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మజీ ఈశ్వరరావు, నామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్, నోముల సత్యనారాయణ, అశోక్, మూడే సతీష్ నాయక్, గంధం జయమ్మ, రత్తయ్య, పెరమయ్య, బొల్లా ప్రసాద్, షణ్ముఖం, తాము సూరిబాబు, రామన్న దొర తదితర మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీని మండల, గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు.

# భూముల పునఃసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి






**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఆగష్టు 13:** భూముల పునఃసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సర్వే శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వీవీఎస్ఎన్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం గంగవరం గ్రామంలో పర్యటించిన ఆయన తొలుత భూముల కొలతలకు సంబంధించిన నియంత్రణ కేంద్ర బిందువు ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లకు పలు సూచనలు చేశారు.అనంతరం క్షేత్రస్థాయిలో జరుగుతున్న భూముల సర్వే పనులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పునఃసర్వే సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.మధ్యాహ్నం గిరిజన సంక్షేమ సంస్థ సమావేశ మందిరంలో సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. పునఃసర్వే పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, పనులను వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వీవీఎస్ఎన్ కుమార్, జిల్లా సర్వే భూసంబంధిత అధికారి శ్రీనివాస్, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.